# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 115 గుంటూరు, సోమవారం 05- 01 - 2026 పేజీలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.



సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


# కృష్ణా జలాలపై త్వరలోనే వాస్తవాలు వివరిస్తా



**అమరావతి, జనవరి 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** నీటి పంపకాల అంశానికి సంబంధించి అన్ని విషయాలను త్వరలోనే ప్రజలకు తెలియజేస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ అంశంపై ప్రభుత్వం పూర్తిగా అధ్యయనం చేసి, వివరంగా మాట్లాడుతామని ఆయన స్పష్టం చేశారు. నీటి వనరుల నిర్వహణలో రాష్ట్ర ప్రయోజనాలే ప్రధాన లక్ష్యమని సీఎం పేర్కొన్నారు.నీటి పంపకాల (లిఫ్ట్ ఇరిగేషన్) అంశంపై త్వరలో పూర్తి వివరాలు తెలియజేస్తామని చంద్రబాబు చెప్పారు. ఇటీవల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను తన విన్నపం మేరకు ఆపించినట్లు చెప్పిన నేపథ్యంలో చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టు పనులు 2020లోనే ఎన్జీటీ, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో ఆగిపోయాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందే సంబంధిత పనులు ఆగాయని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపకం వివాదం నేపథ్యంలో ఈ అంశం ఇప్పుడు చర్చనీయాంశమైంది. కాగా, రాష్ట్రంలో నీటి వనరుల నిర్వహణ, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతి (రాయలసీమ లిఫ్ట్, పట్టిసీమ వంటివి)కి సంబంధించి ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టతనిచ్చే అవకాశం ఉంది. పోలవరం, వెలిగొండ వంటి మేజర్ ప్రాజెక్టులతో పాటు ఈ నీటి పంపకాలు ఏపీ రైతులకు కీలకం. చంద్రబాబు త్వరలో వివరణ ఇవ్వనుండడంతో ఈ అంశం మీద మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# సాయిబాబా కుటుంబాన్ని పరామర్శించిన సీఎం



**జనవరి 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇటీవల గుండెపోటుతో కన్నుమూసిన సికింద్రాబాద్ టీడీపీ పార్లమెంటరీ అధ్యక్షుడు పిన్నమనేని సాయిబాబా కుటుంబ సభ్యులను పరామర్శించారు. విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు విమానాశ్రయం నుంచి నేరుగా సికింద్రాబాద్ లోని సాయిబాబా నివాసానికి వెళ్లారు. సాయిబాబా చిత్రపటానికి నివాళు లర్పించి, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ హైదరాబాద్‌కు వచ్చిన ప్రతిసారి సాయిబాబా స్వాగతం పలికేవారని గుర్తుచేసుకున్నారు. చివరి శ్వాస వరకు పార్టీకి విధేయుడిగా పనిచేసిన గొప్ప వ్యక్తిని కోల్పోవడం బాధాకరమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మన్‌గా సాయిబాబా చేసిన సేవలను ఆయన కొనియాడారు. సాయిబాబా కుటుంబం సమస్యల్లో ఉందని తెలిసిందని, వారికి పార్టీ అన్ని విధాలా అండగా నిలుస్తుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు.

# అన్ని హామీలు నెరవేరుస్తాం:



**అమరావతి, జనవరి 04 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి సమీప గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామని మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. ఈ పనులు సుమారు రూ.900కోట్లతో జరుగుతున్నాయని వెల్లడించారు. రాజధాని నిర్మాణంతో పాటు గ్రామాలను అభివృద్ధి చేయాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు చెప్పారని ప్రస్తావించారు. ఆరునెలల్లోగా అన్ని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు. ల్యాండ్ పూలింగ్ సమయంలో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు అన్ని హామీలు నెరవేరుస్తామని భరోసా కల్పించారు. ఈ విషయంలో అధైర్యపడొద్దని ధైర్యం చెప్పారు. రాజధాని గ్రామం ఐనవోలులో మంత్రి నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్‌కు రైతులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే

2 లో

# ఎయిర్ పోర్ట్‌పై మాట్లాడే అర్హత జగన్‌కు లేదు:



**న్యూఢిల్లీ, జనవరి 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మరోసారి మండిపడ్డారు. భోగాపురం ఎయిర్‌పోర్టుపై మాట్లాడే అర్హత వైఎస్ జగన్‌కు లేదని స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు ఏదో సహాయ సహకారాలు అందించినట్లు మాట్లాడుతు న్నారంటూ ఆయనపై విజయనగరం ఎంపీ కలిశెట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో భోగాపురం ఎయిర్ పోర్ట్‌పై కోర్టు వెళ్తామంటూ మీరు చేసిన వ్యాఖ్యలు గుర్తు లేవా? అంటూ జగన్‌ను ఎంపీ కలిశెట్టి సూటిగా ప్రశ్నించారు. జగన్‌కి మతిమరుపు ఉండొచ్చు.. కానీ విజయనగరం ప్రజలతోపాటు అధికారులకు జగన్ చేసిన ఈ వ్యాఖ్యలు ఇంకా గుర్తున్నాయని పేర్కొన్నారు. గతంలో సీఎం చంద్రబాబు హయాంలోనే భోగాపురం ఎయిర్ పోర్ట్‌కు శంకుస్థాపన జరగగా.. మళ్లీ ఆయన హయాంలోనే ప్రారంభమవుతుందన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌పై వైఎస్ జగన్ చేసిన ట్వీట్‌ను ఈ సందర్భంగా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ప్రస్తావించారు. ఎయిర్ పోర్టు విషయంలో ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలంటూ వైఎస్ జగన్‌కు ఎంపీ హితబోధ చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ వద్దని.. అన్యాయం జరిగిందంటూ రైతులను రెచ్చగొట్టి కోర్టుకు వెళ్లారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు నేతృత్వంలో ఈరోజు విమానం టెస్టింగ్ సైతం పూర్తయిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ పరిసర ప్రాంతాల్లో 500 ఎకరాలు భూమిని తీసుకోవాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చూశారంటూ కలిశెట్టి ఆరోపణలు గుప్పించారు.

# భోగాపురం విమానాశ్రయంలో ప్రయాణాలపై కేంద్రమంత్రి క్లారిటీ

**విజయనగరం, జనవరి 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం దిగింది. ఇవాళ(ఆదివారం) ఉదయం10:15 గంటలకు తొలి బిజినెస్ ఫ్లైట్ ల్యాండింగ్ అయింది. ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో భోగాపురానికి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, తెలుగుదేశం విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు చేరుకున్నారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌లో 300 విమానాలు దిగే సదుపాయం కల్పించింది. తొలి దశ నిర్మాణ పనులకు రూ.4,592 కోట్ల వ్యయం అయింది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మీడియా సమావేశం నిర్వహించారు. సీఎం చంద్రబాబునాయుడు దూరదృష్టికి ప్రతి రూపం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయమని వ్యాఖ్యానించారు. ఈ రోజు ఉద్విగ్నభరితమైన క్షణాలను అనుభవించానని తెలిపారు. అల్లూరి సీతారామరాజు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి మీరు చేరుకున్నారనే మాట విమానంలో వినిపించే సరికి ఎంతో పులకించిపోయానని పేర్కొన్నారు. 96 శాతం విమానాశ్రయ పనులు పూర్తి అయ్యాయని తెలియచేయటానికి ఎంతో సంతోషిస్తున్నామని తెలిపారు రామ్మోహన్ నాయుడు. విమానాశ్రయ నిర్మాణం కోసం భూములు అందించిన రైతులకు ధన్యవాదాలు తెలిపారు. అన్ని పనులు పూర్తి అయ్యాయని చెప్పటం కోసమే ఈ రోజు టెస్ట్



2 లో

# ప్రగతి పథంలో కొత్త పుంతలు తొక్కనున్న ఉత్తరాంధ్ర: మంత్రి లోకేశ్



**అమరావతి, జనవరి 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌అబశ్రీశ్రీలో తొలి విమానం ల్యాండింగ్ కావడంతో ఉత్తరాంధ్ర అభివృద్ధికి ద్వారాలు తెరుచుకున్నాయని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు ఈ రోజు (ఆదివారం) ఒక మైలురాయి అని ఆయన అభివర్ణించారు. ప్రధాని మోదీ నాయకత్వంతోపాటు ఆయన దార్శనికతకు మంత్రి నారా లోకేశ్ ధన్యవాదాలు తెలిపారు. 2014-19 మధ్య ఎన్డీయే ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించిందని గుర్తు చేశారు. 2026 జూన్ నుంచి ఈ ఎయిర్‌పోర్ట్‌లో కమర్షియల్ ఆపరేషన్స్ ప్రారంభమవుతాయని తెలిపారు. దాంతో ఉత్తరాంధ్ర ప్రగతి పథంలో కొంత పుంతలు తొక్కుతుందని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా మంత్రి నారా లోకేశ్ ఆదివారం స్పందించారు. అల్లూరి సీతారామరాజు ఎయిర్ పోర్ట్, భోగాపురం ఎయిర్ పోర్ట్ పదాలను హ్యాష్ ట్యాగ్‌తో మంత్రి నారా లోకేశ్ ట్వీట్ చేశారు.

విజయనగరం జిల్లా భోగాపురంలో గ్రీన్‌ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ నిర్మితమవుతోంది. ఆదివారం న్యూఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక విమానం ఈ ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ అయింది. ఈ విమానంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఏటీసీ చైర్మన్‌తోపాటు పలువురు ఉన్నతాధికారులు భోగాపురం ఎయిర్ పోర్టుఅబశ్రీశ్రీకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వీరికి జిల్లా ఉన్నతాధికారులతోపాటు విమానయాన సంస్థ అధికారులు ఘన స్వాగతం పలికారు అత్యాధునిక టెక్నాలజీతో భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను నిర్మిస్తున్నారు. ఇప్పటికే 96 శాతం ఎయిర్ పోర్ట్ పూర్తయిందని జీఎంఆర్ సంస్థ తెలిపింది. ఈ ఎయిర్‌పోర్ట్‌లో ఈ రోజు విమానం ల్యాండ్ కావడంపై సీఎం చంద్రబాబుతోపాటు ఆయన కేబినెట్‌లోని పలువురు మంత్రులు సైతం సంతోషం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.

# కాకాణిపై సోమిరెడ్డి షాకింగ్ కామెంట్స్

**నెల్లూరు, జనవరి 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మాజీ మంత్రి కాకాణి తన గురించి వచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రూ.వంద కోట్లు తినేశారని తన గురించి మాట్లాడతారా అని ఫైర్ అయ్యారు. ఆయనకు సిగ్గూ, శరం ఉంటే, రాజకీయ లక్షణాలు ఉంటే నిరూపించుకోవాలని ఛాలెంజ్ చేశారు. నెల్లూరు జిల్లా అంతటా రూ.వందల, కోట్ల పనులు జరిగితే, తాను రూ.వంద కోట్లు తిన్నానని అసత్యాలు మాట్లాడుతారా? అని దుయ్యబట్టారు. ఇవాళ(ఆదివారం) నెల్లూరు జిల్లాలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. జిల్లాలో ఇరిగేషన్ పనులు జరగకుండానే తాను బిల్లులు వసూల్ చేసుంటే నిరూపించాలని సవాల్ విసిరారు. సిగ్గుతో ఆయన తలదించు కోవాలని విమర్శించారు. వైసీపీ హయాంలో జిల్లాలో ఎలాంటి పనులు


2 లో



# ఆ వ్యాఖ్యలు అసత్యం

**అమరావతి, జనవరి 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తెలంగాణ ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ పనులను నిలిపివేసిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల మాట్లాడారు. అయితే సీఎం వ్యాఖ్యలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తప్పుపట్టింది. తన విన్నపం మేరకు, తనపై గౌరవంతో సీఎం నారా చంద్రబాబునాయుడు రాయలసీమ లిఫ్ట్ నిలిపివేశారని రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అసత్యమని ఏపీ సర్కార్ తెలిపింది. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఎలాంటి అనుమతులు

2 లో



## భోగాపురం విమానాశ్రయంలో ప్రయాణాలపై కేంద్రమంత్రి క్లారిటీ

ఫ్లైట్ డ్రైవ్ జరిగిందని వెల్లడించారు. జీఎంఆర్, మాన్సాస్ ఏరోస్పేస్ ఎడ్యుసిటీ ప్రాజెక్ట్ ఈ అంతర్జాతీయ విమానాశ్రయంలో గేమ్ ఛేంజర్ కాబోతున్నాయని వివరించారు. ఏరోస్పేస్ ఎడ్యుసిటీతో అంతర్జాతీయ స్థాయిలో బహుళ ప్రయోజనాలు కలుగుతాయని పేర్కొన్నారు. భోగాపురం విమానాశ్రయాన్ని జూన్ నాటికి జాతికి అంకితం చేస్తామని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు.

## కాకాణిపై సోమిరెడ్డి షాకింగ్ కామెంట్స్

చేయకుండానే, రూ.కోట్లు తినేశారని ఆరోపణలు చేశారు. జగన్ హయాంలో చేసిన పనులను కాకాణి నిరూపించాలని బహిరంగంగా తాను సవాల్ విసిరితే తన మీద ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. సిగ్గూ, శరం లేకుండా మాట్లాడుతారా..?, కాకాణి కంటే సిగ్గులేదని... వారి పత్రికకైనా సిగ్గు ఉండాలి కదా..? అని ఎద్దేవా చేశారు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.
కాకాణి కండీషన్ బెయిల్‌పై ఉన్నావనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ప్రతిరోజూ పోలీసు అధికారులను బెదిరిస్తావా..?, టీడీపీ శ్రేణులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు చించేస్తారా? అని ఫైర్ అయ్యారు. పోలీసులంటే కాకాణి అండ్ కోకు భయం లేకుండా పోయిందని మండిపడ్డారు. కాకుటూరులో శివాలయం భూములపై కాకాణి తనపై ఆరోపణలు చేస్తే, వాస్తవాలు నిరూపించానని ప్రస్తావించారు. ఆయన మాత్రం ఈ విషయంలో నవ్వుల పాలయ్యారని విమర్శలు చేశారు. ఇరిగేషన్ శాఖలో రూ.150 కోట్లు తినేశావని ఆరోపించారు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.
చివరిలో తాము ఆ బిల్లులు ఆపేశామని గుర్తుచేశారు. పనులు చేయకుండానే ఆ నగదు స్వాహా చేశావని... ఒకే పనికి మూడు, నాలుగు శాఖల నుంచి బిల్లులు ఎందుకు పెట్టారని ప్రశ్నల వర్షం కురిపించారు. ఏపీ సార్వత్రిక ఎన్నికలకు ఒక్క రోజు ముందు... కాకాణి అల్లుడు ఓ కంపెనీకి సీఈఓ అయిపోయారని ఎద్దేవా చేశారు. ఆ కంపెనీ పేరుతో భూములు కొట్టేశారని ఆరోపించారు. కాకాణి తన గురించి అనవసరంగా మాట్లాడుతున్నావని ధ్వజమెత్తారు. బైరటీస్‌తో ఎన్నో కోట్లు అవినీతికి తెరదీశావని మండిపడ్డారు. ఆరితేరిన దొంగల ముఠా వైసీపీలోనే ఉందని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సెటైర్లు గుప్పించారు.

## ఆ వ్యాఖ్యలు అసత్యం

లేకుండా రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్‌ను నాటి ప్రభుత్వం చేపట్టిందని ప్రస్తావించింది. రాయలసీమకు రోజుకు మూడు టీఎంసీల నీరు అంటూ భారీ ప్రకటనలతో అనుమతులు లేకుండా జగన్ హయాంలో పనులు చేపట్టారని గుర్తుచేసింది. నాటి సీఎం జగన్ ప్రచారంతో రాయలసీమ లిఫ్ట్‌అబశ్రీశ్రీకు సంబంధించి కోర్టులో కేసులు వేసింది తెలంగాణ ప్రభుత్వం. కేంద్ర ప్రభుత్వంతో పాటు ఎన్జీటీతో సహా పలు స్థాయిలో తెలంగాణ ప్రభుత్వ ఫిర్యాదు చేసింది. తెలంగాణ ప్రభుత్వ ఫిర్యాదులతో విచారించి అనుమతులు లేని కారణంగా పనుల నిలిపివేసిందని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. 2020లోనే ఈ మేరకు ఎన్జీటీ, కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని ప్రస్తావించింది. 2024లో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రాకముందే ఆ ప్రాజెక్టు పనులు నిలిపివేసింది కేంద్రం. చంద్రబాబు సెంట్రిక్‌గా తెలంగాణ రాజకీయాలు నడుపుతూ లబ్ధి పొందేందుకు ఆ రాష్ట్రంలోని అధికార, విపక్షలు ప్రయత్నం చేస్తున్నాయని ఏపీ ప్రభుత్వం విమర్శించింది. ఏపీ నీటి హక్కులు, రాయలసీమ సాగునీటి ప్రయోజనాల విషయంలో ఏ మాత్రం రాజీ ఉండబోదని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. రాయలసీమ లిఫ్ట్ ప్రారంభించిన విధానం, అనుమతులు, పనుల నిలిపివేతపై ఆధారాలతో సహా వాస్తవాలు బయటపెడతామని ఏపీ ప్రభుత్వం తేల్చిచెప్పింది. ఈ నేపథ్యంలోనే మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఇందుకు సంబంధించిన ఆధారాలను ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విడుదల చేస్తారని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది.

## అన్ని హామీలు నెరవేరుస్తాం: నారాయణ

శ్రావణ్ కుమార్‌తో కలిసి గ్రామ సభలో పాల్గొన్నారు మంత్రి నారాయణ. రాజధాని గ్రామాల అభివృద్ధిపై గ్రామస్థుల అభిప్రాయాలను తీసుకున్నారు. రాజధాని గ్రామాల్లో కోట్లాది రూపాయలతో తమ ప్రభుత్వం మౌలిక వసతుల పనులు చేపడుతోందని వెల్లడించారు. గ్రామాల్లో ఉన్న ఇతర అవసరాలను కూడా అడిగి తెలుసుకుంటున్నామని అన్నారు. గ్రామస్థులు అడుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేస్తామని చెప్పుకొచ్చారు. ఒక్కొక్క గ్రామాన్ని ఎలా అభివృద్ధి చేస్తున్నామో మంత్రి నారాయణ వివరిస్తున్నారు.



**క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరావు** బడుగు బలహీన వర్గాల పార్టీ సిపిఐ మునగోటి శ్రీనివాసరావు బడుగు బలహీన వర్గాల భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని పెదకూరపాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు అన్నారు క్రోసూరు మండల పరిధిలోని పీసపాడు బీసీ కాలనీలో సిపిఐ శాఖ సమితి ఆధ్వర్యంలో ఆదివారం సిపిఐ జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ 1925 డిసెంబర్ భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిందని వంద సంవత్సరాల శతాబ్ద వారోత్సవాల్లో భాగంగా దేశవ్యాప్తంగా పండగ వాతావరణం లో వేడుకలు నిర్వహించుకోవడం శుభ పరిణిమన్నారు తెలంగాణ సాయుధ భూమికోసం భుక్తి కోసం కార్మికుల హక్కుల కోసం పోరాడిన పార్టీ సిపిఐ అని శ్రీనివాసరావు అన్నారు పోతుగంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ నియోజవర్గ రైె సంఘం అధ్యక్షులు కంచేటి పెద్దబ్బాయి మాట్లాడుతూ ఆనాటి నుండి ఈనాటి వరకు అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల పక్షన సిపిఐ జెండా పోరాటం నిర్వహిస్తుందని వారు గుర్తు చేశారు జనవరి 18వ ఖమ్మంలో సిపిఐ 100 సంవత్సరాల శతాబ్ద వేడుకలకు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు సిపిఐ నాయకులు ఆకుల శ్రీనివాసరావు పీర్లపాటి శివుడు చామంతి పూడి పాండు మహిళా కార్యదర్శి యాదగిరి శకుంతల ఆనందు లక్ష్మ పిచ్చమ్మ పోపిరి సత్యనారాయణ క్రోసూరు పట్టణ సిపిఐ కార్యదర్శి యాదగిరి

## రహదారి భద్రత మాసోత్సవాలు నిర్వహించిన పెద్దవడుగురు, ఎస్సై ఆంజనేయులు మరియు ఆర్డిఓ రాజాబాబు.









**పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ జనవరి 4 రిపోర్టర్ సి. రాము :** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం కాసేపల్లి టోల్ ప్లాజా వద్ద గుంతకల్ ఆర్డీవో. రాజాబాబు, పెద్దవడుగూరు ఎస్సై. ఆంజనేయులు పోలీసుల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ రాజాబాబు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధన పై అవగాహన లేకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చని తెలిపారు. ఫోర్ వీలర్ వాహనాలు కూడా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడపడం నేరమని, అలాగే మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం అని తెలిపారు. 18 సంవత్సరాలు దాటిన వారంతా చట్టపరంగా మోటర్ లైసెన్స్ తీసుకోవాలన్నారు. డ్రైవింగ్ వ్యక్తిగత అనుభవంగా కాకుండా సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. వాహనాలు కండిషన్లో ఉండకపోవడం, అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, అవగాహన లోపంతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్నాయని చెప్పారు. ప్రయాణంలో మొబైల్ వాడకం, మద్యం సేవించి వాహనాలు అతివేగం నడపడం వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతు న్నాయి అని తెలిపారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో క్రమ శిక్షణ తో వాహనాలు నడపాలని తద్

## ఎమ్మెల్యే ప్రవీణ్ పుట్టినరోజు సందర్భంగా భారీ ర్యాలీ






**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ :** పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ జన్మదినం పురస్కరించుకొని ఆదివారం పెదకూరపాడు మండలంలోని పరస గ్రామం నుండి 75 తాళ్లూరు గ్రామం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు . ఈ సందర్భంగా కార్యకర్తలు నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యేను పరస నుండి 75 తాళ్లూరు జన్మదిన వేడుకల ప్రాంగణానికి ఈలలతో, కేకలతో తోడుకొని వచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ తెదేపా నాయకులు వెన్న సాంబశివరెడ్డి, పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు జాన్ సైదా పెదకూరపాడు మండల తెదేపా అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, మాజీ అధ్యక్షులు అర్తి మల్ల రమేష్, 75 తాళ్లూరు సొసైటీ చైర్పర్సన్, ఏటుకూరి రత్నకుమార్, వడ్లమూడి అప్పారావు ,గల్లా బాబురావు, భాష్యం ఆంజనేయులు, మద్దినేని వెంకట సత్యనారాయణ, బెల్లంకొండ గోపాలరావు, ముంతాజ్, మక్కెనసాగర్, మండల టిడిపి యువ నాయకులు మేదరమెట్ల సౌమిత్ చౌదరి పరస నుండి 75 తాళ్లూరు వరకు ఎమ్మెల్యే బ్యానర్లతో హోరెత్తించారు. పరుచూరి నాని అండర్ ప్రసాదు, గల్ల శివ నాగరాజు, కూటమి అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు

## సిపిఐ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం నిర్వహించిన సిపిఐ నాయకులు.!!



**పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ జనవరి 4 రిపోర్టర్ సి. రాము :** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు సీపీఐ కార్యాలయము నందు సీపీఐ మండల కమిటీ సమావేశము సీపీఐ సీనియర్ నాయకులు వై.సూర్యనారాయణరెడ్డి, నారాయణ,సీపీఐమండలకార్యదర్శి,వి.వెంకట రాముడు యాదవ్ అధ్వర్యములో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ చేనేత కార్మికునికీ కూటమి ప్రభుత్వము హామీప్రకారము 36వేలురూ॥అందించి చేనేత కుటుంబాలను ఆదుకొని 200 యూనిట్లు ఉచిత విద్యుత్తును అందించాలి మర మగ్గాలు ఎత్తివేయాలి, ఉపాధి బిల్లులు తక్షణమే కూలీలకు అందించాలి, ఉపాధి పని ముట్లు ఇవ్వాలి,ఉపాధిహామీ పేరు మార్చకూడదు, పెద్దవడుగూరు మండల కేంద్రంలో పబ్లిక్ లెట్రిన్లు కట్టించాలని సీపీఐ మండల కమిటీ తరపున డిమాండ్ చేస్తున్నాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమములో సీపీఐ మండల సహరకార్యదర్శి రంగస్వామి,ఏఐటియుసి మండల కార్యదర్శి ఉశేన్ పీరా, రంగనాయకులు, అల్లాబకాష్ ,సుధాకరగౌడు, ఓంనారాయణ,ముత్యాలరెడ్డి, రామయ్య, నాగేంద్ర, మల్లికార్జనయ్య, తదితరులుపాల్గోన్నారు.



## అడిగొప్పల వాగులో బైక్ తో సహా మృతదేహం లభ్యం

**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి.పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా దుర్గి మండలంలో అడిగోప్పల గ్రామం శివారులో కల్వర్టు కింద బైక్ తో సహా మృతదేహం లభ్యం మృతుడు పెదగార్లపాడు గ్రామానికి చెందిన నాగరాజుగా గుర్తింపు.సంఘటన జరిగి దాదాపు మూడు రోజులు క్రితం జరిగినట్లుగా తెలుస్తుంది.గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు వచ్చి శవాన్ని వెలికి తీస్తున్నారు బైక్ తో సహా వాగులో మునిగిపోయి ఉండడంతో ఎవరు గమనించలేదు అన్నట్లుగా తెలుస్తుంది, మృతుడు నాగరాజు ప్రస్తుతం దుర్గి కందిపప్పు లో పనిచేస్తూ దుర్గి లోనే నివాసం ఉంటున్నాడు. జనవరి ఒకటో తారీకు సాయంత్రం తల్లిదండ్రుల వద్దకు వెళ్తాను అంటూ దుర్గి నుంచి బయలుదేరిన క్రమంలో అడిగోప్పల గ్రామ శివారులో ఉన్న మలుపును గమనించక ప్రమాదవశాత్తు కల్వర్టు కింద వాగులో పడిపోయి మృతి చెందినట్లుగా తెలుస్తుంది బైక్ తో సహా నీటిలో మునిగిపోవడంతో ఎవరు గమనించని వైనం,ఈరోజు ఉదయం అటుగా వెళు తున్న వాహన దారులు వాగులో తేలుతున్న శవాన్ని చూసి పోలీసులు సమాచారం అందించడంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది,మృతుడు అధిక వేగం వల్లనే మలుపు తిప్పలేక ఎదురుగా ఉన్న వాగులోకి వెళ్లినట్లుగా భావిస్తున్నారు.దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దుర్గి పోలీసులు తెలిపారు.

# అందరూ గోపి లాగా ముందుకు రావాలి ఎమ్మెల్యే ప్రవీణ్





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పి ఫోర్ పథకంలో భాగంగా పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ జన్మదిన పురస్కరించుకొని పెదకూరపాడు మండలం జలాలపురం తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు సరిపుడి గోపి గ్రామానికి చెందిన మన్నం హరికృష్ణ వీర్లంకమ్మ లకు 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాష్యం గోపిని అభినందించారు గోపి లాగా అందరు ముందుకు రావాలని పేదరికం లేని సమాజాన్ని స్థాపించాలని ఎమ్మెల్యే అన్నారు. గోపి మాట్లాడుతూ సహాయం చేయడంలో మనసుకు తృప్తిగలదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఎమ్మెల్యే ప్రవీణ్ ను సన్మానించిన క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ జన్మదినం పురస్కరించుకొని ఆదివారం పెదకూరపాడు నియోజకవర్గ క్రైమ్ కౌంటర్ దినపత్రిక ఇన్చార్జి బొంత కోటేశ్వరరావు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి ఎమ్మెల్యే గారు నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు

# దద్దరిల్లినా 75 తాళ్లూరు ఘనంగా ఎమ్మెల్యే ప్రవీణ్ పుట్టినరోజు వేడుకలు





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పెదకూరపాడు మండలం 75 తాళ్లూరు గ్రామంలో కొత్తగా నిర్మింపబడిన టిటిడి కళ్యాణ మండపంలో పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పెదకూరపాడు నియోజకవర్గ నలుమూలల నుండి కార్యకర్తలు నాయకులు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ముందుగా మండలంలోని పరస గ్రామం నుండి 75 తాళ్లూరు సభ ప్రాంగణం వరకు ర్యాలీతో బ్యానర్లతో కార్యకర్తలు ఈలలు కేకలతో ఎమ్మెల్యేని ప్రాంగణానికి తోడుకొని వచ్చారు. తన అభిమాన నేతను కార్యకర్తలు ఒక్కొక్కరిగా ఘనంగా సత్కరించారు. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలను సంతోషపరిచారు తెలుగుదేశం పార్టీ పేదల పార్టీ అని సామాన్య కార్యకర్తను కూడా పెద్ద పదవులతో సత్కరించే పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. కార్యక్రమానికి 5 మండలాల అధ్యక్షులు సొసైటీ చైర్పర్సన్లు తెలుగుదేశం కుటుంబం అంతా అంతేకాకుండా అధికారులు భారీగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ పెదకూరపాడు నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చెయ్యటమే కాకుండా ఎవరికి ఎ ఆపద వచ్చినా అండగా నేను ఉన్నానని అభయమిచ్చారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని ధ్యేయంగా పనిచేస్తున్నట్టు తెలిపారు .వంద రోజులు 100 గ్రామాలు కార్యక్రమానికి మంచి స్పందన వస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి నియోజకవర్గ ప్రజలు చూస్తారని తెలిపారు భారీగా కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కు బర్తడే శుభాకాంక్షలు తెలిపిన గంగారావు



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ జన్మదిన పురస్కరించుకొని ఆదివారం ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బిసి సెల్ అధ్యక్షులు నియోజకవర్గం లోని బెల్లంకొండ మండల చంద్రాజుపాలెం గ్రామానికి చెందిన గుంజ గంగారావు ఈ సందర్భంగా గంగారావు మాట్లాడుతూ ఎమ్మెల్యే గారు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భవిష్యత్తులో మరెన్నో కీలక పదవులు నిర్వహించాలని గంగారావు హృదయపూర్వకంగా కోరుకున్నారు

# నగరంలో కీలక క్రైమ్, ట్రాఫిక్ స్టేషన్లకు ఎస్హెచ్ఓలుగా సీఐలను నియమించాలి



**రుషికొండ, ఎండాడ, వేపగుంట, షీలానగర్‌లో కొత్తగా పోలీస్‌స్టేషన్లు ఏర్పాటు చేయాలి**

**సీపీకి పలువురు పోలీసుల ప్రతిపాదన**

**డీజీపీతో రేపు జరిగే సమావేశంలో ప్రస్తావించే అవకాశం**

నగరంలో కొన్ని పోలీస్‌స్టేషన్ల హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ) స్థాయిని అప్‌గ్రేడ్ చేయాలనే ప్రతిపాదన తెరపైకివచ్చింది. శాంతిభద్రతల పోలీస్‌స్టేషన్లకు సీఐలు, క్రైమ్, ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్లకు ఎస్‌ఐలు ఎస్‌హెచ్‌వోలుగా వ్యవహరిస్తున్నారు. వాటిలో కీలక పోలీస్‌స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓల స్థాయిని సీఐలుగా అప్‌గ్రేడ్ చేయడంతోపాటు భవిష్యత్తు అవసరాల దృష్ట్యా కొత్త పోలీస్‌స్టేషన్లు ఏర్పాటుచేయాలని పోలీస్‌శాఖలో కొందరు సీపీకి వినతిపత్రం ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఈనెల 6న విజయవాడలో డీజీపీతో జరిగే సమావేశంలో దీనిపై సీపీ ప్రస్తావిస్తారని చెబుతున్నారు.నగరంలో ఆరు సబ్‌డివిజన్లలో 23 శాంతిభద్రతల పోలీస్‌స్టేషన్లున్నాయి. వీటికి సీఐలు ఎస్‌హెచ్‌ఓలుగా వ్యవహరిస్తున్నారు. ట్రాఫిక్ విభాగానికి 21 స్టేషన్లుండగా ఎస్‌ఐలే ఎస్‌హెచ్‌ఓలు. తొమ్మిది మంది సీఐలు పర్యవేక్షణ అధికారులుగా వ్యవహరిస్తున్నారు. క్రైమ్ విభాగానికి 23 పోలీస్‌స్టేషన్లుండగా ఆరుగురు సీఐల పర్యవేక్షణలో ఎస్‌ఐలే ఎస్‌హెచ్‌ఓలుగా వ్యవహరిస్తున్నారు. నగరంలో గాజువాక, దువ్వాడ, హార్బర్, మల్కాపురం, పీఎంపాలెం తదితర పోలీస్‌స్టేషన్ల పరిధిలో చోరీలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఆయా కేసులను సీఐ, ఏసీపీలు పర్యవేక్షిస్తుండగా ఎస్‌ఐలే దర్యాప్తు చేయాల్సి వస్తోంది. దీనివల్ల మరో కేసు నమోదైతే అప్పటికే దర్యాప్తుచేస్తున్న కేసులను ఏఎస్‌ఐ లేదా హెడ్‌కానిస్టేబుల్‌కు అప్పగిస్తున్నారు. ఫలితంగా జాప్యంతో పాటు నిందితులు తప్పించుకునేందుకు ఆస్కారం ఏర్పడుతోంది. సీఐ ఎస్‌హెచ్‌ఓగా ఉంటే చోరీలను స్వయంగా లేదంటే ఎస్‌ఐల సాయంతో దర్యాప్తు చేసే వీలుంటుందని పోలీస్ అధికారుల వాదన. నగరం రోజురోజుకీ అభివృద్ధి చెందుతుండడంతో ట్రాఫిక్ భారీగా పెరుగుతోంది. కొమ్మాది, మధురవాడ, హనుమంతవాక వంటి కూడళ్లతోపాటు జగదాంబ జంక్షన్, బీచ్‌రోడ్డు, ద్వారకానగర్ మార్గాల్లో నిత్యం ట్రాఫిక్‌జామ్‌లు ఏర్పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ రద్దీ లేని శివారుప్రాంతాల్లోని పోలీస్‌స్టేషన్లను మినహాయించి మిగిలిన వాటికి ఎస్‌హెచ్‌ఓలుగా సీఐ స్థాయికి అప్‌గ్రేడ్‌చేస్తే సత్ఫలితాలు వస్తాయంటున్నారు. నగర విస్తరణ నేపథ్యంలో వేపగుంట, షీలానగర్, ఐటీ కంపెనీలు ఎక్కువగా ఉన్న రుషికొండ, ఎండాడ ప్రాంతాల్లో ప్రత్యేకంగా పోలీస్‌స్టేషన్లను ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉందంటున్నారు. ఈ అంశంలో ఉన్నతా?ధికారులపై ఒత్తిడి తేవాలని సీపీకి వినతిపత్రాలు అందజేస్తున్నారు. రాయలసీమ జోన్‌లో ఇదే విధానం అవలంభించడంతో క్రైమ్‌రేట్ తగ్గిందని, ఎస్‌ఐలకు సకాలంలో పదోన్నతులు లభిస్తున్నాయని, విశాఖ రేంజ్‌లో 15 ఏళ్లు సర్వీసు గడిచినా పదోన్నతి రావడం లేదని వాపోతున్నారు. దీనిని పరిగణనలోకి తీసుకున్న సీపీ శంఖబ్రతబాగ్చి డీజీపీ హరీష్‌కుమార్‌గుప్తాతో జరిగే సమావేశంలో ప్రస్తావించే అవకాశం ఉందని కొందరు అధికారులు చెబుతున్నారు.

# మహిళల సొమ్ము దారి మళ్లిస్తే జైలుకే



పల్నాడు జిల్లాలో డ్వాక్రా,మెప్మా స్వయం సహాయక సంఘాల నిధుల గోల్ మాల్ పై కలెక్టర్ కృతికా శుక్లా సీరియస్ అయ్యారు. అవినీతిపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. నిధులు దారిమళ్లించిన బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాకుండా, దుర్వినియోగమైన ప్రతి పైసా రికవరీ చేస్తామన్నారు. అక్రమాల వల్ల నష్టపోయిన మహిళా సంఘాలకు ప్రభుత్వం తరపున అండగా ఉండి, తిరిగి రుణాలు పొందేలా చర్యలు చేపడతామన్నారు.

# హరీశ్ రావు వ్యాఖ్యలకు ఎమ్మెల్యే సోమిరెడ్డి కౌంటర్

జనవరి 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్): తెలంగాణ మాజీ మంత్రి హరీశ్ రావు చేసిన ఆరోపణలపై సర్వేపల్లి టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పందించారు. ఏపీ వాళ్లు నీరు దోచుకుంటున్నారనే హరీశ్ రావు ఆరోపణల్లో వాస్తవం లేదని సోమిరెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఆరోపణలకు ప్రజలు ఎన్నికల్లో సమాధానం చెప్పారని, అబద్ధపు ఆరోపణలతో ఓట్లు రావని అన్నారు. ఏడాదికి వేల టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని రాయలసీమ వంటి ప్రాంతాలకు నీటిని అందించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని సోమిరెడ్డి తెలిపారు.



# సినిమా



## వాళ్లలాగా చెయ్యమని నన్ను బలవంతం చేసేవారు.

సౌత్ ఇండస్ట్రీలో ఓ వెలుగు వెలిగిన హీరోయిన్లలో మీనా ఒకరు. చైల్డ్ ఆర్టిస్టుగా తెరంగేట్రం చేసి ఆ తర్వాత కథానాయికగా మెప్పించింది. మెగాస్టార్ చిరంజీవి, వెంకటేశ్, నాగార్జున, బాలకృష్ణ, రజినీకాంత్ వంటి స్టార్ హీరోలతో బ్లాక్ బస్టర్ హిట్స్ చేసింది. దశాబ్దాలపాటు ఇండస్ట్రీని శాసించింది. ఇప్పటికీ సహాయ నటిగా ప్రేక్షకులను అలరిస్తుంది. ఈ క్రమంలోనే ఓ ఇంటర్వ్యూలో మీనా మాట్లాడుతూ తన కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఒకప్పుడు గ్లామర్ పాత్రలకు ప్రాధాన్యతనిచ్చి, అటువంటి పాత్రలు చేయలేదని బాధపడినట్లు తెలిపారు. అయితే పాత్రల ఎంపిక, నటనకు ప్రాధాన్యత ఇవ్వడం తన కెరీర్‌ను మరింత అందంగా మార్చిందని అన్నారు. అలాగే అందరూ హీరోయిన్ల మాదిరిగానే తనను కూడా గ్లామర్ రూల్స్ చేయాలని బలవంతం చేశారని చెప్పుకొచ్చింది.నటి మీనా మాట్లాడుతూ.. ఒకప్పుడు తాను కూడా గ్లామర్ పాత్రలు చేస్తే మరింత గుర్తింపు వస్తుందేమోనని భావించినట్లు తెలిపారు. ఒకప్పుడు గ్లామర్ పాత్రలు చేసే నటీమణులకు లభించే ప్రాధాన్యత, గుర్తింపు చూసి, తాను కూడా అలాంటి పాత్రలు చేయాలనుకున్నానని మీనా తెలిపారు. "నేను కూడా హీరోయిన్నే కదా, వాళ్లకంటే సీనియర్‌ని. నాకెందుకు ఈ గుర్తింపు దొరకడం లేదు?" అని భావించి, అప్పుడు తన తల్లి వద్ద బాధపడిన సందర్భాలను గుర్తుచేసుకున్నారు. కేవలం గ్లామర్ మాత్రమే కాదని, తన పాత్రల ఎంపిక, వైవిధ్యభరితమైన క్యారెక్టర్లు తన కెరీర్‌ను నిలబెట్టాయని ఆమె అన్నారు. ముఖ్యంగా రోజాతో ఒకరికొకరం పోటీపడేవారమని, ఒకరు చేయని సినిమాను మరొకరు చేసేవారమని, "మీనా-రోజా, రోజా-మీనా" అన్నట్లు ఉండేదని ఆమె గుర్తుచేసుకున్నారు.గ్లామర్ పాత్రల ఒత్తిడి గురించి అడగగా, కెరీర్ ప్రారంభంలో పెద్దగా లేకపోయినా, తర్వాత "మీరు కూడా చేయాలి, చేస్తే తప్పు లేదు" అని చాలా మంది ప్రయత్నించారని మీనా అన్నారు. తాను కూడా ప్రయత్నించాలని అనుకొని, ప్రభుదేవా సినిమా కోసం ఒకసారి స్విమ్‌సూట్‌లో నటించానని తెలిపారు. అయితే, ఆ డ్రెస్ వేసుకున్న వెంటనే తాను చాలా అసౌకర్యంగా భావించానని, మేకప్ రూమ్ నుండి బయటకు రావడానికి కూడా ఇబ్బంది పడ్డానని చెప్పారు. "ఈ హీరోయిన్స్ అందరూ ఎలా చేస్తున్నారురా బాబూ" అని నిజంగానే ఆశ్చర్యపోయానని అన్నారు. కమిట్‌మెంట్ ఇచ్చాను కాబట్టి చేశానని, అది తన కెరీర్‌లో ఒక్కసారి మాత్రమే జరిగిందని మీనా స్పష్టం చేశారు.





## కొబ్బరినీరు మంచిదే కానీ.. వీరికి మాత్రం డేంజర్! అస్సలు తాగొద్దు

కొబ్బరినీరు అనేది సహజమైన సూపర్ ఎనర్జీ డ్రింక్‌గా చెబుతారు. ఆరోగ్యంగా ఉన్నవారైనా, అనారోగ్యంతో ఉన్నవారైనా కొబ్బరి నీరు తాగవచ్చని అంటారు. ఇందులో ఎలక్ట్రోలైట్లు పుష్కలంగా ఉంటాయి. డీహైడ్రేషన్‌ను నివారించడంలో ఇది సహాయపడుతుంది. ఇందులో కేలరీలు కూడా తక్కువగా ఉంటాయి. కొబ్బరినీరు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపర్చడంతోపాటు జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. ఇలాంటి అనేక ప్రయోజనాలు ఉన్న కొబ్బరినీటిని కొందరు మాత్రం తీసుకోకపోవడమే మంచిదని వైద్యులు చెబుతున్నారు. అలాంటి వారు కొబ్బరి నీరు తీసుకుంటే ఇతర సమస్యలు వచ్చే అవకాశం ఉందంటున్నారు.మధుమేహ వ్యాధిగ్రస్తులు

కొబ్బరి నీటిలో నీటిలో సహజ చక్కెర ఉంటుంది (200 మి.లీ.కి దాదాపు 6-7 గ్రాములు). ఇది ఇతర శీతల పానీయాల కంటే తక్కువగా ఉన్నప్పటికీ.. ఇది మధుమేహం ఉన్నవారిలో రక్తంలో చక్కెర స్థాయిలను వేగంగా పెంచుతుంది. అందుకే, డాక్టర్ నిర్దేశించిన విధంగా మాత్రమే తీసుకోవాలి.

మూత్రపిండాల వ్యాధి బాధితులు

మూత్రపిండాల వ్యాధి ఉన్నవారికి కొబ్బరి నీరు ప్రమాదకరమనే చెప్పాలి. ఎందుకంటే.. ఇందులో అధిక స్థాయిలో పొటాషియం ఉంటుంది. మూత్రపిండాలు ఈ పొటాషియాన్ని ఫిల్టర్ చేయలేనప్పుడు.. రక్తంలో పొటాషియం స్థాయిలు పెరిగే 'హైపర్‌కలేమియా' అనే పరిస్థితి ఏర్పడుతుంది. ఇది హృదయ స్పందన రేటులో మార్పులు, కండరాల బలహీనతకు కారణమవుతుంది.

అలెర్జీ సమస్యలు ఉన్న వ్యక్తులు

కొబ్బరి నీరు లేదా కొబ్బరి సంబంధిత ఉత్పత్తులను తినేటప్పుడు అలెర్జీలు ఎదుర్కొనే వ్యక్తులు కొబ్బరి నీళ్ళకు దూరంగా ఉండాలి. వీరు కొబ్బరి నీరు తీసుకోవడం వల్ల దురద, చర్మంపై ఎర్రటి మచ్చలు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు ఎదుర్కోవచ్చు.

జలుబు, జ్వరం బాధితులు


ఆయుర్వేదం ప్రకారం.. కొబ్బరి నీళ్ళు శరీరాన్ని చల్లబరుస్తాయి. అందువల్ల, జలుబు, దగ్గు లేదా గొంతు నొప్పి ఉన్నసమయంలో కొబ్బరి నీళ్ళు తాగడం వల్ల కఫం పెరుగుతుంది. దీంతో వారికి వ్యాధి నయం కావడం ఆలస్యం అవుతుంది.

బీపీ బాధితులు

కొబ్బరి నీళ్లలోని పొటాషియం రక్తపోటును తగ్గించడంలో సహాయపడినప్పటికీ.. బీపీ మందులు వాడేవారు జాగ్రత్తగా ఉండాలి. బీపీ మాత్రలతో పాటు కొబ్బరి నీళు తాగడం వల్ల శరీరంలో అధిక పొటాషియం స్థాయిలు ఏర్పడతాయి. ఇతర సమస్యలకు దారితీయవచ్చు.

ఎలక్ట్రోలైట్-నిరోధిత ఆహారం పాటించేవారు

వైద్యుల సలహాతో గుండె జబ్బులు లేదా ఇతర ఆరోగ్య సమస్యల కారణంగా పొటాషియం, సోడియం స్థాయిలను నియంత్రణలో ఉంచుకునేవారు కూడా కొబ్బరినీరుకు దూరంగా ఉండాలి. లేదంటే కొబ్బరి నీరు వారి శరీరంలోని లవణాల సమతుల్యతను దెబ్బతీస్తుంది. వారి ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఏర్పడవచ్చు. అందుకే ఇలాంటి మాత్రం కొబ్బరినీరును వైద్యుల సూచించిన మేరకు తీసుకోవడం లేదా? మానేయడం చేస్తే మంచిది.




## ఇదేం చేస్తుందిలే అనుకునేరు..

కీర దోసకాయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. దీనిని తరచుగా సలాడ్లలో, రైతాలలో లేదా జ్యూస్‌లా తీసుకుంటూ ఉంటారు. ఇందులో దాదాపు 95 శాతం నీరు ఉండటం వల్ల ఇది శరీరానికి హైడ్రేషన్ అందిస్తుంది. బరువు తగ్గడానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి కీరదోస అద్భుతంగా పనిచేస్తుంది. అంతేకాకుండా, విటమిన్ కె, విటమిన్ సి, పొటాషియం లాంటి ముఖ్యమైన పోషకాలు ఇందులో పుష్కలంగా ఉన్నాయి. అయితే, ఈ పోషక ప్రయోజనాలతో పాటు, కొందరికి కీర దోసకాయ ఆరోగ్య సమస్యలను తీవ్రతరం చేయవచ్చని ప్రముఖ న్యూట్రిషనిస్ట్ శ్వేతా షా తెలిపింది.ఆయుర్వేదం ప్రకారం.. కీర దోసకాయ తింటే చలవ చేస్తుందని అంటారు. శరీరంలో చల్లదనం వల్ల వచ్చే సమస్యలతో బాధపడేవారు దీనిని అస్సలు తినకూడదు. ముఖ్యంగా ఆస్తమా, జలుబు, దగ్గు, శ్లేష్మం, సైనస్ లేదా ఉబ్బసం లాంటి సమస్యలున్నవారు పూర్తిగా పక్కకు పెట్టాలి. అలాగే కీరదోస ఎక్కువగా తీసుకోవడం వల్ల వాతాన్ని పెంచుతుంది. ఇప్పటికే కీళ్ల నొప్పులు లేదా శరీరంలో వాపుతో బాధపడేవారు కీరదోసకు దూరంగా ఉండటం మంచిది. కీర దోసకాయలో ఫైబర్ అధికంగా ఉన్నప్పటికీ, సెన్సిటివ్ జీర్ణవ్యవస్థ ఉన్నవారికి ఇది కొన్ని ఇబ్బందులను కలిగించవచ్చు. ఇందులో ఉండే కుకుర్బిటాసిన్ అనే సమ్మేళనం వల్ల ఇరిటబుల్ బౌల్ సిండ్రోమ్(×దీూ) లాంటి జీర్ణ సమస్యలున్నవారికి గ్యాస్, ఉబ్బరం లేదా అజీర్ణం లాంటి లక్షణాలు కనిపించవచ్చు. కీర దోసకాయలో అధిక నీటి శాతం ఉండటం వల్ల మూత్ర విసర్జన సమస్యలతో బాధపడేవారు దీనిని ఎక్కువగా తీసుకుంటే తరచుగా మూత్ర విసర్జన అవసరమై అసౌకర్యానికి గురికావచ్చు. డయాబెటిస్ రోగులకు కీరదోసకాయలు సాధారణంగా సురక్షితమైనవిగా పరిగణిస్తారు. అయితే, కీరదోసకాయ గింజలు ఇన్సులిన్ లేదా గ్లూకోజ్ తగ్గించే మందులు తీసుకునేవారిలో సమస్యలను సృష్టించవచ్చు. పెద్ద మొత్తంలో గింజలు తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా తగ్గి, వణుకు, తలతిరగడం లాంటివి వస్తాయి. నిపుణులు తరచుగా రాత్రి భోజనం తర్వాత కీరదోస తినకూడదని సలహా ఇస్తారు. ఇది జీర్ణం కావడానికి సమయం పడుతుంది.

## 4 నెలలైనా భారత్‌కు అందని ఆసియా కప్..

సెప్టెంబర్ 28, 2025న జరిగిన ఏషియా కప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్, పాకిస్థాన్‌ను 5 వికెట్ల తేడాతో ఓడించి ఘనవిజయం సాధించింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో టీమ్ ఇండియా ఈ టోర్నమెంట్‌లో పాకిస్థాన్‌ను వరుసగా మూడుసార్లు ఓడించి చిత్తు చేసింది. అయితే, ఈ విజయం సాధించి మూడు నెలలు గడిచినా టీమ్ ఇండియాకు మాత్రం విన్నింగ్ ట్రోఫీ అందలేదు. సాధారణంగా టోర్నమెంట్ గెలిచిన వెంటనే విజేత జట్టుకు ట్రోఫీని అందజేస్తారు. కానీ మొహ్సిన్ నఖ్వీ ఇప్పటివరకు ఆ ట్రోఫీని భారత్‌కు ఇవ్వలేదు.భారత్‌కు ట్రోఫీ ఇవ్వని మొహ్సిన్ నఖ్వీ..

ఆసియా కప్ చరిత్రలో ఏ జట్టు గెలిచినా ఆ రోజే అధికారికంగా ట్రోఫీని అందజేయడం ఆనవాయితీ. కానీ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు, ఏసీసీ అధ్యక్షుడు, పాకిస్థాన్ హోం మంత్రిగా ఉన్న మొహ్సిన్ నఖ్వీ హయాంలో ఆసియా క్రికెట్ కౌన్సిల్ చరిత్రలో ఇదొక చీకటి అధ్యాయంగా మిగిలిపోయింది. ఆసియాలోనే అత్యంత బలమైన జట్టుగా భారత్ గెలిచినప్పటికీ, నఖ్వీ ట్రోఫీని అందజేయకపోవడం చర్చనీయాంశంగా మారింది.



## ఈ ముగ్గురు ఆటగాళ్లకు అర్హతే లేదు.

జనవరి 11 నుంచి న్యూజిలాండ్‌తో ప్రారంభం కానున్న మూడు వన్డేల సిరీస్ కోసం సెలెక్టర్లు జనవరి 3న భారత జట్టును ప్రకటించిన సంగతి తెలిసిందే. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ఈ సిరీస్‌కు శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్‌గా నియమించాడు. గిల్ ప్రస్తుతం ప్లీహము గాయం నుంచి కోలుకుంటున్నాడు. అయితే అతని పేరు పక్కన 'స్టార్ణ గుర్తు ఉంది. అంటే బీసీసీఐ మెడికల్ టీమ్ నుంచి అతనికి ఇంకా గ్రీన్ సిగ్నల్ లభించలేదని అర్థం. వైద్య బృందం అనుమతి ఇస్తేనే ఆయన మైదానంలోకి దిగుతాడు. అయితే, ఈ జట్టులో ఎంపికైన ముగ్గురు ఆటగాళ్లపై తీవ్ర చర్చ జరుగుతోంది. వారి ప్రదర్శన అంతంత మాత్రంగానే ఉన్నా, కేవలం కోచ్ గౌతమ్ గంభీర్ చొరవతోనే వారికి చోటు దక్కిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆ ముగ్గురు ఆటగాళ్లు ఎవరో ఓసారి చూద్దాం..

1. రిషబ్ పంత్: లెఫ్ట్ హ్యాండ్ వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్‌ను సెలెక్టర్లు వన్డే జట్టులోకి తీసుకున్నారు. అయితే, 2025 సంవత్సరంలో పంత్‌కు ఒక్క వన్డే మ్యాచ్ కూడా ఆడే అవకాశం రాలేదు. ఏడాది పొడవునా అతను బెంచ్‌కే పరిమితమయ్యాడు. ప్రస్తుత విజయ్ హజారే ట్రోఫీ (2025-26)లో కూడా పంత్ పెద్దగా ప్రభావం చూపలేదు. 5 మ్యాచ్‌ల్లో కేవలం రెండు హాఫ్ సెంచరీలతో 188 పరుగులు మాత్రమే చేశాడు. అదే సమయంలో ధ్రువ్ జురెల్ (379 పరుగులు), ఇషాన్ కిషన్ (2 మ్యాచ్‌ల్లో ఒక సెంచరీతో 146 పరుగులు) అద్భుతంగా రాణిస్తున్నా బీసీసీఐ వారిని విస్మరించింది.
2. నితీష్ కుమార్ రెడ్డి: యువ ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డికి కూడా జట్టులో చోటు దక్కింది. కానీ అతని గత గణాంకాలు ఏమాత్రం ఆకట్టుకునేలా లేవు. ఇప్పటివరకు ఆడిన రెండు వన్డేల్లో నితీష్ కేవలం 27 పరుగులు మాత్రమే చేశాడు. బౌలింగ్‌లో ఒక్క వికెట్ కూడా తీయలేదు. అతని ఎకానమీ రేటు కూడా 7.74 గా ఉంది. ప్రస్తుతం జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీలో కూడా 5 మ్యాచ్‌ల్లో ఒకే ఒక్క అర్థ సెంచరీ, 6 వికెట్లు మాత్రమే తీశాడు. అయినప్పటికీ సెలెక్టర్లు అతనికి వన్డే క్యాప్ ఇచ్చేందుకు మొగ్గు చూపారు.
3. ప్రసిద్ధ్ కృష్ణ: ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణపై కోచ్ గంభీర్ ప్రత్యేక శ్రద్ధ చూపినట్లు కనిపిస్తోంది. ప్రసిద్ధ్ ఇప్పటివరకు 21 వన్డేల్లో 37 వికెట్లు తీశాడు. అతని ఎకానమీ రేటు 6.02 గా ఉంది. విజయ్ హజారే ట్రోఫీలో కర్ణాటక తరపున కేవలం రెండు మ్యాచ్‌లు ఆడి ఒక్క వికెట్ మాత్రమే తీశాడు. మరోవైపు, ఇదే టోర్నమెంట్‌లో 5 మ్యాచ్‌ల్లో 11 వికెట్లు తీసి ఫామ్‌లో ఉన్న మొహమ్మద్ షమీని సెలెక్టర్లు పక్కన పెట్టి ప్రసిద్ధ్‌ను ఎంచుకోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.

న్యూజిలాండ్ వన్డే సిరీస్ కోసం భారత జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), శ్రేయాస్ అయ్యర్ (వైస్ కెప్టెన్)లి, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, మొహమ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, అర్ష్‌దీప్ సింగ్, యశస్వి జైస్వాల్.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.